Hyderabad
Date: 12.08.2018

## PRESS NOTE

**పంద్రాగస్టు నాడు 31 జిల్లాల్లో బిసి రుణాల పంపిణీ లాంఛనంగా ప్రారంభం**

# రజక , నాయి బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న సమావేశం.

**# ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మంత్రి ఈటల నివాసంలో జరిగిన సమావేశం**

**# సీఎం కేసీఆర్ ఆదేశాలతో పంద్రాగస్టు నాడు 31 జిల్లాల్లో రుణాల పంపిణీ లాంఛనంగా ప్రారంభం.**

# సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రూ. 2 వేల కోట్ల వరకు బీసీ వర్గాలకు పూర్తి సబ్సిడీపై గ్రాంట్స్ ఇవ్వాలని సమావేశంలో నిర్ణయం.

# బ్యాంక్స్ ప్రమేయం లేకుండా ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ద్వారా లబ్ధిదారులకు గ్రాంట్స్ ఇవ్వాలని నిర్ణయం

# బీసీ రుణాల మంజూరు విషయంలో లబ్ధిదారులు దళారుల మోసపూరిత మాటలను నమ్మవద్దని సూచించారు. రుణాల మంజూరులో పైరవీలకు స్థానం లేదు. పూర్తిగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది.

# సీఎం కేసీఆర్ బీసీ వర్గాల పెన్నిధి. దీనులు, అభాగ్యుల బాధలు, ఆకలి, ఆర్తనాథాలు తెలిసిన వ్యక్తి .

# నిరంతరం గా రుణాల అందజేసే ప్రక్రియ .

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద లకు , ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి మొదటి ప్రాధాన్యత .

# పేదరికమే గీటురాయి గా లబ్ధిదారులకు ఆర్థిక సాయం.

# ఈ సమావేశంలో మాజీమంత్రి సారయ్య, ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం , అలోక్, చంద్రశేఖర్, సంఘాల నాయకులు పాల్గొన్నారు.